


# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

బుధవారం 25 సెప్టెంబర్ 2024

4 పేజీలు






# దుర్గమ్మను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

## అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్



**విజయవాడ సెప్టెంబర్ 23 మనం ప్రతినిధి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు మంగళవారం ఉదయం ఇంద్రకీలాద్రి చేరుకొని కనకదుర్గ అమ్మవారి దర్శనం చేసుకొన్నారు. తోలుత అమ్మవారి ఆలయ మెట్లను శుభ్రపరిచి, మెట్ల పూజ చేశారు. అనంతరం అమ్మవారి దర్శనంనకు విచ్చేసిన ఆయనకు రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ,, ఆలయ ఈవో కె ఎస్.రామరావు ఆలయ మర్యాద తో స్వాగత పలికారు. ఆలయ వేదపండితులు పూర్ణకుంభం, వేదమంత్రోచ్చారాణలతో అంతరాలయం తోడ్కొని వెళ్లారు. ఆలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచనం కల్పించి, శేషవస్త్రం, ప్రసాదాలను దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు ఆలయ ఈవో అందజేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియానుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి తో పాటుగా ఎంపీ లు కేశినేని శివనాథ్ (చిన్ని), బాలశౌరి ఎమ్మెల్సీ హరి ప్రసాద్ ఇతరులు ఉన్నారు.

## రైతులకి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చేలా

# మేలైన సాగు అందించాలి

## కేంద్ర భారీ పరిశ్రమల ఉక్కు శాఖ మంత్రి, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ



**ఆచంట, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి నిచ్చే మేలైన సాగు రైతుకు అందించాలని కేంద్ర భారీ పరిశ్ర మల ఉక్కు శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. మంగళ వారం ఉదయం ఆచంట మండలం కరుగోరుమిల్లి పొలం పిలుస్తుంది కార్యక్ర మంలో పాల్గొన్న కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ హాజర య్యారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు సర్వీస్ ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోచిస్తున్నా యనిభూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో రైతుల పేరున చెల్లిస్తానన్నా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించకపోవడంతో విపత్తులకు రైతులు నష్టపోయారు ఆరోపించారు. దాల్వా ధాన్యం బకాయిలు చెల్లించకపోవడంతో కూటమి ప్రభుత్వం 1600, కోట్ల రూపాయలు రైతుల బకాయి లను కూటమి ప్రభుత్వం చెల్లించింద న్నారు. ఆధునిక టెక్నాలజీ డ్రోన్ ద్వారా పంట పొలంలో పురుగు మందులు పిచికారీ చేసే విధానం మేలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు రైతు భరోసా ఇన్సూరెన్స్ చెల్లిస్తున్న దన్నారు. నకిలీ పురుగులు మందులు నకిలీ విత్తనాలు విక్రయాలపై నిగాపించామ న్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో మేలుకోలు తెలిసిన రైతులతో రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. వరితోపాటు ఇతర పంటలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. విషతుల్య ఆహారాన్ని వద్దంటూ ఆర్గానిక్ వ్యవసాయంపై ఆసక్తి చూపుతున్నారని చెప్పారు వ్యవసాయ ఖర్చులు తగ్గించి దిగుబడి పెంచేలా పొలం పిలుస్తుంది పొలంబడి కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవ సాయంపై ఏర్పాటు

(మిగతా 2లో..



**విజయవాడ సెప్టెంబర్ 23 మనం న్యూస్ :** మంగళవారం సాయంత్రం దేవస్థానం మహామండపం 7వ అంతస్తు నందలి పెద్ద రాజగోపురం ఎదురుగా ఉన్న కార్యాలయం నందు దసరా మహోత్సవములు -2024 పోస్టర్ మరియు ఆహ్వానం పత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ సమావేశానికి వచ్చిన ఎంపీ ఎమ్మెల్యేలు అందరూ ఈ సంవత్సరం దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగేలా చర్యలు తీసుకుం టున్నామని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆల ఈవో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంనకు

## దసరా మహోత్సవాల

# గోడ పత్రిక ఆవిష్కరణ

విజయవాడ నగర ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి మరియు గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము హాజరవగా ఆలయ ఈవో కె ఎస్ రామరావు వీరికి స్వాగతం పలికారు. అనంతరం మహామండపం 7 వ అంతస్తు లో ఉన్న కార్యాలయం నందు తోలుత అమ్మవారి ప్రార్ధనతో కార్యక్రమం ప్రారంభించగా నగర ఎం పి కేశినేని చిన్ని , పశ్చిమ శాసనసభ్యులు చిన్న చౌదరి గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము ఆలయ ఈవో దేవస్థానం నందు అత్యంత వైభవముగా జరుగు దసరా మహోత్సవముల గోడ పత్రిక మరియు ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. అనంతరం మీడియానుద్దేశించి దసరా మహోత్సవముల ఏర్పాట్లు మరియు కల్పిస్తున్న సౌకర్యముల గురించి ప్రశంగించారు.



## పరిశుభ్రత, పచ్చదనం, దేహదారుడ్యం ఆరోగ్యవంతమైన

# సమాజ నిర్మాణానికి దోహదపడతాయి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం, సెప్టెంబరు 24, మనం బ్యూరో :** స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం తణుకు నియోజకవర్గం శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన 2కె రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విద్యతో పాటు దేహదారు ద్యం కూడా అవసరమని ఈ విషయాన్ని తెలియ చెప్పడానికే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా 2కె రన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరిస రాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, వ్యాయామం కూడా అలవాటు చేసుకోవ లసిన అవసరం ఎంతైనా ఉం దని ఈ సందర్భంగా తెలిపారు. తణుకు శాసనస భ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ మన భారత ప్రధాని సంక ల్పంతో ప్రతి ఏటా పరిశుభ్రతా కార్యక్ర మాల పేరిట వివిధ కార్యక్రమాలను నిర్వహించుకోవ డం జరుగుతుందన్నారు. మన స్వభా వంలో కూడా మార్పు వచ్చినప్పుడే పరిశుభ్రతను అలవర్చుకోగ లమన్నారు. తణుకు పట్టణం పచ్చదనం, పరిశుభ్రతలో ఉత్తమంగా ఉండేదని గత ప్రభుత్వ హయాంలో అది కొరవడింద న్నారు. మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మన అందరిపైన ఉంద న్నారు. పచ్చని చెట్లు భవిష్యత్తును నిర్మి స్తాయని, అన్ని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు పరిశుభ్రత వలన కలిగే ప్రయోజనాలపై పూర్తి అవగాహన కల్పిం చాలన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి మంచి పాలన అందించే దిశగా ముందుకు వెళు _న్నారని, మన వంతు బాధ్యతగా సహాయ సహకా రాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**పరిసరాలు పరిశుభ్రతతో పాటు పచ్చదనంతో నిండి ఉండాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయటం, వేరొకరు వచ్చి అనేది ఉండకూడదని మన స్వభా వంలో, మన సంస్కారంలో భాగంగా పరిశుభ్రత ఉండాలన్నారు. మనమే చెత్తకు కేటాయిం చిన ప్రదేశంలో మాత్రమే చెత్తను వేయాలని సూచించారు. విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను అలవర్చు కోవాలని తద్వారా మంచి సమా జాన్ని నిర్మించుకోగలుగుతా మన్నారు.**

ఈరోజు 2కె రన్ కు వచ్చిన యువత వచ్చే ఎన్నికల నాటికి ఓటు హక్కును పొందుతారని, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఒక బాధ్యత గల వ్యక్తిగా మెలగాల్సిన అవసరం ఉందన్నారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించడానికి విద్యార్థులు పోటీ తత్వంతో ముందుకు వెళ్లాలన్నారు. తణుకు పట్టణంలోని శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ కళాశాల నుండి మున్సిపల్ కార్యాలయం వరకు సుమారు ఆరు వేల మంది విద్యార్థులతో 2కే రన్ పచ్చదనం పరిశు భ్రతపై ప్ల కార్డులు ప్రదర్శిస్తూ, స్లొగన్స్ ఇస్తూ ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. 2కె రన్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు మున్సిపల్ (మిగతా 2లో..

## రైతులకి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చేలా మేలైన సాగు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

చేసిన స్టాల్స్‌ను కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ పితాని సత్యనారాయణ పరిశీలించారు అనంతరం పొలంలో డ్రోన్ సహాయంతో పురుగుల మందు పిచికారిని ప్రదర్శనలో తిలకించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ జెడ్ వెంకటేశ్వరరావు సర్పంచ్ అల్లం పద్మావతి సూర్యప్రకాష్, జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, సీడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సలాది మురళీకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు కేతా మీరయ్య, జనసేన మండల అధ్యక్షులు జవాజి బాలాజీ, తమ్మినేడి ప్రసాద్ మరియు రైతులు, జనసేన బిజెపి టిడిపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత, పచ్చదనం, దేహదారుఢ్యం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయి

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మెమెంటోలను అందజేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడే పల్లిగూడెం ఇన్చార్జ్ ఆర్డిఓ, కె.ఆర్.సి.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారా యణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, తహసిల్దార్ అశోక్ వర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణం లోని వివిధ కళాశాలల యాజమాన్యాలు, వారి ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు తదితరుల పాల్గొన్నారు.

**పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యం-జిల్లా కలెక్టర్**

అనంతరం స్వచ్ఛత సేవా కార్యక్ర మాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసు పత్రి నందు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని, వారు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంద న్నారు. వారి ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న గొప్ప గొప్ప వ్యక్తులు పారిశుద్ధ్య కార్మికులు అని కొనియాడారు. వైద్య పరీక్షలలో వచ్చిన ఫలితాలను బట్టి వైద్యం అందించడంతో పాటు మందులను అందజేయడం జరుగుతుం దన్నారు. అనారోగ్యంగా ఉన్న వారికి నిరంతరాయంగా వైద్యుల సహాయం అందేలా సంబంధిత వైద్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసి వైద్య సహాయాన్ని అందజేయాలని ఆదేశించారు. తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఈరోజు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ద్వారా 150 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. పారిశుద్ధ్య కార్మికు లకు అవసరమైన దుస్తులను, షూ, గ్లౌజులు, నూనె, తదితర తదితర వస్తువులను అందజేయాలన్నారు. మెడి కల్ క్యాంపు సందర్శన సందర్భంలో ఆర్డీవో బి.శివన్నారాయణ రెడ్డి, తహసి ల్దార్ అశోక్ వర్మ, వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# కుక్కునూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం విజయవంతం





**కుక్కునూరు, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలం పిలుస్తోంది అనే కార్యక్రమం కుక్కునూరు మండల కేంద్రంలో నిర్వహించారు. పోలం పిలుస్తోంది అనే కార్యక్రమానికి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, జనసేన పార్టీ అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ముందుగా పోలం పిలుస్తోంది పోస్టర్లను వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. రైతులతో కలిసి పొలం దగ్గరికి వెళ్లి పంట దిగుబడి ఏ విధంగా పెంచుకోవాలి, సాగులో మెలుకవులు, సోలార్ పద్ధతులు వ్యవసాయం ఎలా చేయాలి వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ రైతులకు విన్నవించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ రైతు కళ్ళల్లో వెలుగు చూడాలంటే ఆకాంక్షతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, జనసేనా ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, కోశాధికారి లక్ష్మణస్వామి, గంధం నాగరాజు బిజెపి నాయకురాలు రచమడుగు వరలక్ష్మి, పులి శీను, మాచర్ల రమణయ్య, నరసింహ రావు బాలాజీ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం





**చింతూరు, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం మరియు జంతు శాస్త్ర ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యతోపాటు సేవా దృక్పధాకాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. సేవా కార్యక్రమంలో పాల్గొనుట వల్ల వ్యక్తిత్వ వికాసంతోపాటు నాయకత్వ లక్షణాలు అలవడతాయ న్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ తమ గ్రామంలో జరిగిన గతకాలపు ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు చేసిన సేవా కార్యక్రమాలు తెలుపుతూ, విద్యార్థులు ఎలాంటి ధన సహాయం లేకుండా ప్రజలకు ఉచిత సేవ చేయడం తన హృదయాన్ని ఆకర్షించిందన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్. సేవా కార్యక్రమాలు చేయ డంలో పోటీ పడాలన్నారు. ఆంగ్ల అధ్యాపకులు ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక ప్రవర్తన, నిజాయితీ, సేవా దృక్పధకం అలవాటు చేసుకోవాలన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి జి.హారతి మాట్లాడుతూ సమాజ సేవా కూడా విద్యలో భాగమేనన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం యొక్క చిహ్నం మరియు లక్ష్యాలను వివరించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.వై. పద్మ, కె.శకుంతల, ఎస్.అప్పనమ్మ, కె.శైలజ,కె. శ్రీలక్ష్మి, కె. శ్రీదేవి, ఎన్. రమేష్,ఆర్. మౌనిక, పి.అలివేలు, ప్రకాష్, శ్రీనివాస్, సుభద్ర మరియు అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య



**కుక్కునూరు, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** కుక్కునూరు ఏజెన్సీ మండలంలో ఉన్న గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసి గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ.కృష్ణచైతన్య ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం మండలంలోని గుండుగూడెంలో సీపీఐ పార్టీ గ్రామ నాయకుడు సోడే. రాంబాబు అధ్యక్షతన గ్రామశాఖ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో గిరిజనులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నేడు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెంది కొత్త పుంతలు తొక్కినా.. ఎన్ని ప్రభుత్వాలు మారినా గిరిజనలను పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.నేటికీ గిరిజన గ్రామాల్లో కరెంట్, రహదారులు,తాగునీటి వంటి మౌలిక వసతులను కల్పించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కాగా గ్రామాలకు వెళ్ళాలంటే కాలిబాటలే దిక్కుని,వర్షాకాలం వస్తే మోకల్లోతు బురదలో గ్రామాలు దర్శనమిస్తాయిని వాపోయారు.గతంలో కురుములతోగు వలస ఆదివాసీ గుంపులో అతిసారం ప్రబలి ఒకరిద్దరు మృత్యువాత పడటం పాలకుల పాలనకు నిలువుటద్దంని ఆరోపించారు.పలు గ్రామాల్లో కరెంట్ సరఫరా లేక గిరిజనులు అవస్థలు పడుతున్నారని అడవి బిడ్డల బాధలు వర్ణనాతీతంగా మారాయని ఆయన వాపోయారు.కాగా ట్రైబల్ వెల్ఫేర్ నిధుల ద్వారా గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం గిరిజన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి గిరిజన గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలని పరిష్కరించాలని కృష్ణచైతన్య ప్రభుత్వాన్ని కోరారు.ఈ శాఖా సమావేశంలో కుక్కునూరు మండలం కార్యదర్శి మైసాక్షి. వెంకటాచారి,జిల్లా సమితి సభ్యులు అయతా.సురేష్, కూరాకుల.బాబూరావు, జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు వర్మా.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి :** కుక్కునూరు మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయంలో మండలి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గెస్ట్‌గా పాల్గొన్న మన్నవ.కృష్ణచైతన్య మాట్లాడుతూ డిసెంబర్ 26 తేదిన జరిగే సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామంలో పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కామ్రేడ్స్ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## న్యూ న్యూ యు క్యాంపెయిన్‌ని మొదలు పెట్టిన మ్యాక్స్ ఫ్యాషన్




**గాంధీనగర్ సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** దుబాయ్‌కు చెందిన ల్యాండ్‌మార్క్ గ్రూప్ సంస్థ యొక్క ఫ్యాషన్ బ్రాండ్ మాక్స్ ఫ్యాషన్ ఇప్పుడు 'న్యూ న్యూ యు' పేరుతో సరికొత్త ప్రచారాన్ని మొదలుపెట్టిందని మ్యాక్స్ ఫ్యాషన్ మార్కెటింగ్ హెడ్ పల్లివి పాండే, రీజనల్ హెడ్ సుమిత్ చందనా తెలిపారు. ప్రఖ్యాత నటి, స్టైల్ ఐకాన్ కల్కి కేక్లాతో ప్రత్యేక సహకారంతో మ్యాక్స్ ఫ్యాషన్ బ్రాండ్ సరికొత్త అధ్యాయంలోకి అడుగు పెట్టడానికి సిద్ధమైందన్నారు. వర్క్ వేర్, క్యాజువల్ అవుట్‌ఫిట్‌లు, ఫ్యూజన్ ఫెస్టివ్ వేర్ లేదా హై-గ్లామ్ అకేషన్ వేర్) కోసం సరికొత్త ఆవిష్కరణలను సిద్ధం చేశామన్నారు. ఈ ప్రచారంలో ప్రధానంగా ఈ సీజన్ కు అద్భుతంగా నప్పే స్టైల్ ని హైలెట్ చేసామని, ఈ స్టైలిష్ కలెక్షన్ ను వినియోగదారుల దగ్గరకు తీసుకెళ్లగలిగే అసాధారణ మరియు స్టైల్ ఐకాన్ కోసం కల్కి కేక్లాతో తీసుకున్నామన్నారు. ఈ సరికొత్త 'న్యూ న్యూ యు' కలెక్షన్‌తో, మ్యాక్స్ ఫ్యాషన్... వెస్ట్రన్ & ఫెస్టివల్ యొక్క లేటెస్ట్ స్టైల్స్ అందుబాటులో ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా 210కి పైగా నగరాల్లోని 520కి పైగా ఉండేస్టోర్‌లు, ఆన్‌లైన్‌లో డబ్ల్యు డబ్ల్యూ డబ్ల్యూ డాట్ మ్యాక్స్ ఫ్యాషన్ డాట్ ఇన్ లో వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు.

## గొల్లప్రోలులో మహా అన్నదానం




**గొల్లప్రోలు, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** గొల్లప్రోలు పట్టణ పరిధి రంగప్ప చెరువు వీధిలో మంగళవారం గణపతి నవరాత్రులను పురస్కరించుకొని గణపతి మండపం ఉత్సవ కమిటీ సభ్యులు మహానధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మంగళవారం ఉదయం 10 గంటల నుండి విచ్చేసినటువంటి అశేష భక్తజనానికి స్వామివారి అన్న ప్రసాదం అందించారు ఈ అన్న సమారాధన కార్యక్రమానికి ఘనంగా విరాళాలు అందించిన జనసేన పార్టీ నాయకులు బస్సా చిట్టిబాబు సిద్ధ వారి కుటుంబ సభ్యులు విరివిగా విరాళాలు అందించి మహానదన కార్యక్రమాని విజయవంతంగా పూర్తి చేశారు ఈ కార్యక్రమానికి యావన్మంది భక్తులు విచ్చేసి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు....

## బాదం పప్పులతో హృదయాన్ని ఆరోగ్యంగా, సంతోషంగా ఉంచండి



**గాంధీనగర్, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ప్రతి ఏటా సెప్టెంబర్ 29న జరుపుకుంటారు. ఇటీవలి అధ్యయనంలో 29.4 శాతం స్వీయ నివేదిత హృదయ సంబంధ వ్యాధుల ప్రాబల్యాన్ని వెల్లడించారు. గుండె జబ్బులకు వ్యతిరేకంగా జరిపే పోరాటంలో బాదం ఒక శక్తివంతమైన తోడ్పాటుగా ఉంటుంది. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, జింక్, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియంతో సహా 15 ముఖ్యమైన పోషకాలతో హృదయానికి ప్రయోజనాన్ని బాదం అందిస్తుంది. చక్కటి సమతుల్య ఆహారంలో కొన్ని బాదం పప్పులను చేర్చడం, గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి ప్రయోజనకరమైన అలవాటుగా చెప్పవచ్చు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి



**ఆలమూరు, సెప్టెంబర్ 24 మనం ప్రతినిధి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం లోని జొన్నాడ గ్రామంలో 216(ఏ) నెంబరు గల జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై ఎం.అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చొప్పెల్ల గ్రామానికి చెందిన వానపల్లి రాజేష్(30), దుళ్ల గ్రామానికి చెందిన వేగిరాజు సీతారామరాజు(36) అనే ఇద్దరు వ్యక్తులు ఏపీ 39 ఆర్ఏ 0774 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై రావులపాలెం వైపు నుండి తమ స్వగ్రామాలు చేరుకునే తరుణంలో జొన్నాడ ఏటి కొట్టు సమీపానికి వచ్చేసరికి అదే మార్గంలో ఏపీ 39 టీవై 5840 నెంబరు గల మత్స్యకారుల వాహనం కపిలేశ్వరం వైపుకు మలుపు తీరుగుచుండగా ద్విచక్ర వాహనదారులు వెనుక నుండి బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మండపేట ఏరియా ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఏపిఐఐసిగా చైర్మన్ మంతెన రామరాజు నియామకం



**భీమవరం, సెప్టెంబర్ 24, మనం బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ప్రకటిస్తూ మంగళవారం ఉత్తర్వులను జారీ చేసింది. ఇందులో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా ఉండి మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజును ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే టికెట్ త్యాగానికి దక్కిన ప్రతిఫలంగా నామినేటేడ్ పోస్టు వరించిందని కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**తాళ్లపూడి, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** వేగేశ్వరపురం మరియు ప్రక్కిలంక గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతీ మంగళ మరియు బుధ వారాలలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు గ్రామాలలో పర్యటిస్తామని తాళ్లపూడి మండల వ్యవసాయాధికారిని రుచిత పేర్కొన్నారు. రైతులకు మెరుగైన విస్తరణ సేవలు అందించుట, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుట, సేంద్రీయ మరియు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమానికి; గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశు రామారావు అధ్యక్షత వహించగా, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కైగాల శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఇందుగుల రామకృష్ణ పాల్గొన్నారు. ప్రక్కిలంక గ్రామం లో తెలుగుదేశం పార్టీ నాయకులు నాయుడు హనుమంత రావు, కందుల బాల నాగేశ్వర రావు, వెటర్నరీ డాక్టర్ బాలాజీ శంకర్ మరియు సిబ్బంది మణికంత, గ్రామ సహాయకులు, వెటర్నరీ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# డైసన్ నుంచి ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లు




**గాంధీనగర్, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** భారతదేశంలో తన మొదటి ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్‌లను డైసన్ ఆవిష్కరించింది. భారతదేశం యొక్క డైసన్ ఆన్‌ట్రాక్ హెడ్‌ఫోన్స్ అంబాసిడర్, మ్యూజిక్ ఐకాన్ బాద్‌షాతో పాటు చీఫ్ ఇంజనీర్ జేక్ డైసన్ న్యూఢిల్లీలో నిర్వహించిన విడుదల కార్యక్రమంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉత్పత్తిని పరిచయం చేశారు. అదనంగా, వారు రాబోయే ఓటీటీ షో 'ఆన్ ట్రాక్ టు స్టార్‌డమ్' ట్రైలర్‌ను ప్రదర్శించారు. ఇది సంగీతాన్ని రూపొందించడంలో బాద్‌షా సృజనాత్మక ప్రక్రియను వీక్షకులకు తెలియజేస్తుంది. రూ.44,900 ధరతో, డైసన్ ఆన్ ట్రాక్ హెడ్‌ఫోన్‌లు భారతదేశంలోని డైసన్ డాట్ కామ్, డైసన్ డెమో స్టోర్‌లలో అందుబాటులో ఉన్నాయి.

# హనుమాన్ జంక్షన్‌లో డాక్టర్ గోగినేని అంత్యక్రియలు



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** హనుమాన్ జంక్షన్ కు చెందిన సీనియర్ డాక్టర్ గోగినేని భాస్కరరావు (87) సోమవారం రాత్రి 11-40 గంటలకు విజయవాడ మణిపాల్ హాస్పటల్‌లో కన్ను మూశారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గోగినేని గత 56 సంవత్సరాలుగా హనుమాన్ జంక్షన్‌లో వైద్యం చేస్తూ ఫ్యామిలీ డాక్టర్‌గా ఆయనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారు. బార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మంగళవారం హనుమాన్ జంక్షన్‌లో ఆయన అంత్య క్రియల్లో పాల్గొని నివాళులర్పించిన వారిలో గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధన రావు, స్రవంతి ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్, బాపులపాడు మాజీ సర్పంచ్ కాకాని అరుణ, వేగిరెడ్డి సూర్యనారాయణ, వేగిరెడ్డి బాలాజీ, తుమ్మల సుబ్బయ్య, వేములపల్లి శ్రీనివాసరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి వి రమణ, వీరమాచినేని నాగయ్య, గుండపనేని ఉమా ప్రసాద్, ఆళ్ల గోపాలకృష్ణ, లింగం శ్రీధర్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ సంతాపం వ్యక్తం చేశారు.

# బోల్డ్ న్యూ ప్రోగ్రాంను ప్రారంభిస్తోన్న కోర్టెవా అగ్రిసైన్స్

**గాంధీనగర్, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** భారతదేశంలో అగ్రి-వేల్యూ చెయిన్ లో 2030 నాటికి రెండు మిలియన్ల మంది మహిళలకు మద్దతు ఇవ్వడానికి సమగ్రమైన ప్రోగ్రాంను కోర్టెవా అగ్రిసైన్స్ ప్రారంభిస్తోంది. లక్ష్యభరితమైన మద్దతు, సాధనాలు, వ్యవస్థలను కేటాయించడం ద్వారా, కోర్టెవా మహిళలను రైతులు, పరిశోధకులు, ఔత్సాహికులుగా ప్రారంభించే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఈ చొరవ వనరులను సమానంగా పొందడం, నిర్ణయాలు చేసే బాధ్యతలను ప్రోత్సహిస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరిచే టెక్నిక్స్ ను మెరుగుపరుస్తూ, ఆహార భద్రతను పెంచుతోంది. ఈ ప్రోగ్రాం సంప్రదాయబద్ధమైన కార్పొరేట్ బాధ్యతను అధిగమించింది. లింగ సమానత్వాన్ని సమీకృతం చేసే ఉద్యమాన్ని, సుస్థిరమైన అభివృద్ధి, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహిస్తోంది.




# రెండవ రోజు గృహనిర్బంధం దారుణం

## నమాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్

**ఆచంట, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** ఏలూరుపాడులో జరిగిన అంబేద్కర్ ఫ్లెక్సీ ని చించేసిన ఉండి ఎమ్మెల్యే రఘురాం కృష్ణం రాజును అరెస్టు చేయకుండా పోలీస్ లు కాలయాపన చేయటం దారుణమని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆచంట వేమవరం లో రెండవ రోజు గృహనిర్బంధం ఆచంట పోలీసు వారు చేయటం చాలా దారుణమని ప్రజల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం ద్వంద వైఖరి విడనాడాలని తప్పు చేసిన వారిని శిక్షించకుండా ఉద్యమా నాయకులను గృహనిర్బంధం సిగ్గుచేటని పుష్ప రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోలాటి ప్రసాదరావు, తరపట్ల జోషి తదితరులు పాల్గొన్నారు.




# గర్భిణీ స్త్రీలను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



**పోడూరు, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** పోడూరు మండలం, గుమ్ములూరు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి నాయకులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో చేసినటువంటి సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రజలకు ఆయన వివరించారు.తదనంతరం కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ సిహెచ్ ఇందిరా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు కార్యక్రమంలో ఆయన పాల్గొని పండంటి బిడ్డలకు సుఖ ప్రసవాలు ద్వారా జన్మనివ్వాలని గర్భిణీ స్త్రీలను మనస్ఫూర్తిగా అక్షింతలు వేసి ఆశీర్వదించారు.అదేవిధంగా ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, కూటమి ప్రభుత్వానికి చెందిన టిడిపి, జనసేన,బిజెపి,నాయకులు గర్భిణీ స్త్రీలను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాలకొల్లు ప్రాజెక్టు,పోడూరు,జిన్నూరు,గుమ్ములూరు సెక్టార్ సూపర్వైజర్లు, కె మోహనరాణి, ఎంయన్ పద్మావతి,జి హేమతులసి,అంగనవాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకుని మహోన్నత నాయకుడుగా నిలిచారు




**బోరాగం శ్రీనివాస్ టిడిపి నియోజకవర్గ కన్వీనర్**

**పోలవరం, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని మహోన్నత నాయకుడిగా నిలిచారని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బోరాగం. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఏపీ ట్రై కార్ చైర్మన్ పదవికి ఎంపికైన వార్త తెలుసుకున్న నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయన నివాసం వద్దకు చేరుకొని ఆయనకు సాలువ కప్పి సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో త్యాగం చేయాలని చంద్రబాబు తనకు పిలుపునిచ్చారని ఆయన ఆయన పిలుపుమేరకు పార్టీ కోసం నిరంతరం కృషిచేసి చేసిన త్యాగానికి ఫలితం దక్కిందని నేడు ట్రై కార్ చైర్మన్ పదవి అందుకోవడం పట్ల సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు ఏలూరు ఎంపీ పుట్టా. మహేష్ కుమార్, యాదవ్‌కి పార్టీ అభిమానులు కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలవరం మండలంలో ఇది మంచి ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**పోలవరం, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** పోలవరం మండలం ఎల్లండి పేట గ్రామ సచివాలయం కోండ్రుకోట పునరవాస గ్రామ సచివాలయాల వద్ద మంగళవారం ఇది మంచి ప్రభుత్వం ,పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమాల్లో రైతులకు మత్స్యకారులకు వ్యవసాయ శాఖ మత్స్యశాఖ అధికారులు పంట దిగుబడులపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కోండ్రుకోట పునరావాస కాలనీలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ చక్రం రంగవల్లి పలువురిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పోలవరం తాసిల్దార్ సాయిరాజు ,ఇంచార్జ్ ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏడి బుజ్జి బాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి కే రాంబాబు, వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఈ కరుణశ్రీ డాక్టర్ దేవీ వరప్రసాద్, పోలవరం ఏఎంసీ సెక్రటరీ యు మోహన్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గంగరాజు, కూటమి నాయకులు జనసేన సీనియర్ నాయకులు కొణతల. ప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు గునపర్తి. వీర వెంకట సత్యనారాయణ మండల అధ్యక్షులు తెలగం శెట్టి. రాంప్రసాద్, కరిబండి. నాగరాజు, బొరగం వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి తాతి విజయ కుమారి, బొడ్డు కృష్ణ, నునకాని రాంబాబు, పిల్లి నాగరాజు, గుబ్బ రాంబాబు, సబ్బారపు శ్రీరామ్మూర్తి, పిల్లి నాగరాజు, పోతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించిన కూటమి ప్రభుత్వం

- రైతుల నోట్లో మట్టి కొట్టిన జగన్ సర్కార్
- ఎమ్మెల్యే సత్యానందరావు





**రావులపాలెం, సెప్టెంబర్ 24, మనం ప్రతినిధి :** గడచిన అయిదేళ్ళ వైసీపీ పాలనలో రైతులను నిండా ముంచిన జగన్ ధాన్యం డబ్బులను చెల్లించకుండా వారి జీవితాలతో ఆడుకున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను చెల్లించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం కొమరాజులలంక గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కెవి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలుసుకున్న కూటమి ప్రభుత్వం రూ.1675 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేసిందని చెప్పారు. డీఎస్సీ అభ్యర్థుల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని, పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. వెయ్యి రూపాయల పెంచి పింఛన్లు అందిస్తున్నామని, మొదటి తారీకునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని చెప్పారు. వంద రోజుల పాలనలో అభివృద్ధికి బాటలు వేశామని సత్యానందరావు తెలిపారు. అనంతరం గ్రామంలో జరిగిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి వెంకటస్వామి, గుర్రాల నాగభూషణం, తోట స్వామి, గుర్రాల సుబ్బారాయుడు, గంధం సూరిబాబు, అప్పన రాంబాబు, ఈమని విద్యశంకర్, బిల్లా శ్రీనివాస్, మెండు నాగేశ్వర రావు, గుర్రాల రాజు, అప్పన రమణయ్య, బద్దె యేసు, కొనాల అంబేద్కర్, అంబటి కిషోర్, కంఠంశెట్టి చంటి, చిట్టూరి శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఇది మంచి మనసున్న ప్రభుత్వం

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**





**జగ్గయ్యపేట సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్నాడని, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేశారని శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలోని మిట్ట గూడెం గర్ల్స్ హై స్కూల్ వద్ద జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేశ్రీరాం రాజగోపాల్ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కౌన్సిల్ సభ్యులు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన ఒక నియంతను తలపించిందని కాబట్టే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలు, స్టిక్కర్లు అంటించారు. అనంతరంవంద రోజుల కూటమి పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని, వంద రోజుల్లో వందకు మించి మంచి పనులు చేసిన ప్రభుత్వం ఇదేనని ప్రజలే కొనియాడుతున్నారని అన్నారు. నాటి వైసీపీ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. యువతకు చదువుతోపాటు ఉద్యోగ భరోసా కల్పించేందుకు ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తామని, రాష్ట్రాన్ని 2047 విజన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజా నాయకుడిగా, సేవకుడిగా గుర్తింపు పొందారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ లేకపోతే పెన్షన్లు ఇవ్వలేరన్న వైసీపీ విష ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ నెలలో మొదటి రోజునే 100 శాతం పెన్షన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇసుకను ఉచితంగా అందించేందుకు నూతన పాలసీ తీసుకురావడం జరిగిందని, నాడు కల్తీ మద్యాన్ని సరఫరా చేసి వందలాది మంది ప్రాణాలను జగన్ రెడ్డి బలితీసుకున్నారని కల్తీ మద్యాన్ని పూర్తిగా అరికట్టామన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో వైసీపీ ప్రభుత్వం ఘోరమైన తప్పుదాన్ని చేసిందని, కమీషన్ల కక్కుర్తితో కల్తీ నెయ్యిని కొనుగోలు చేసి మహా అపరాదాన్ని చేసిందన్నారు. తిరుమల శ్రీవారి ఆలయాన్ని వైసీపీ నాయకులు దోచుకున్నారని, హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించిన వారికి శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిల్ సభ్యులు కన్నెబోయిన రామలక్ష్మి గొట్టే నాగరాజు, సంగేపు బుచ్చిబాబు నకిరికంటి వెంకట్, వెంకట్రామయ్యతదితర కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం





## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/కిర్లంపూడి, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సంధర్భంగా జగ్గంపేట నియోజకవర్గం, కిర్లంపూడి మండలం, బూరుగుపూడి గ్రామపంయితీ వద్ద మంగళవారం "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ మరో అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. పౌష్టికాహార మహోత్సవాల సందర్భంగా సిడిపిఓ పూర్ణిమ ఆధ్వర్యంలో పౌష్టికాహారం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. భాగంగా ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా హయాంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పాలనను గాలికి వదిలేసి, అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేసి, రాష్ట్ర సంపద సర్వనాశనం చేసి ఏ శాఖలోనూ ఒక్క రూపాయి నిధులు లేకుండా దోచేసి సంక్షోభంలోకి నెట్టేశారని ఆయన అన్నారు. అలాంటి సంక్షోభ సమయంలో రాష్ట్ర ప్రజలు నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, ఆ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని అన్నారు. పంచభూతాలను దోచేయడమే కాకుండా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదంలో జంతు కొవ్వు పదార్ధాలు కలిసిన కల్తీ నెయ్యిని వాడి శ్రీవారి సొమ్మును దోచేయడంతో పాటు కోట్లాది హిందువుల మనోభావాలను నాటి వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్ల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే మంచి ప్రభుత్వం గా నిలిచిందని, మరింత మంచి చేసేందుకు తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. గత వైసీపీ పాలన నుండి ప్రజలకు విముక్తి లభించిందని, వంద రోజుల కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని బూ రుగుపూడి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని నెహ్రూ అన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్వీఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, చదరం చంటిబాబు, పాఠం శెట్టి రవి, కుంచే తాతాజీ, క్లస్టర్ ఇంచార్జి పాఠం శెట్టి మురళీకృష్ణ గ్రామ సర్పంచ్ ఆశపు రామలక్ష్మి, ఉప సర్పంచ్ పాటంశెట్టి కృష్ణ మూర్తి, వైస్ ఎంపీపీ పాటంశెట్టి సత్యవతి, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**పాలకొల్లు, సెప్టెంబర్ 24, మనం ప్రతినిధి :** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వ వంద రోజుల పాలనలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ముందుకు వెళుతుందని ఇది మంచి ప్రభుత్వంగా అన్ని వర్గాల ప్రజలు కొనియాడుతున్నారని కూటమి నాయకులు తెలిపారు. పాలకొల్లులో అంబేద్కర్ సామాజిక భవనంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొని మాట్లాడారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు, పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి నిమ్మల రామానాయుడు అహర్నిశలు ప్రజలకు అభివృద్ధితోపాటు సంక్షేమ ఫలాలను అందించాలనే ద్వేయంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు కష్టనష్టాలతో మెలిగారని నేడు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జీవీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కర్నేన నాయుడు రాష్ట్ర టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు కర్నేనా రోజారమణి మహమ్మద్ జానీ పొట్నూరు శ్రీనివాస్ బిజెపి టౌన్ అధ్యక్షులు జక్కంపూడి కుమార్ సెక్రటరీ కొండ కుమార్ జనసేన నాయకులు విన్నకోట గోపి 27 వ వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ బీరా వెంకటరమణ బొంతు తిరుమలరావు మజ్జి జప్పారావు కిల్లారి రామారావు బీరక శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్లుగా ఎదురుచూస్తున్న బొబ్బర్లంక బ్రిడ్జిపై రోడ్డుకు మోక్షం

- గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రయాణికుల ఇక్కట్లు
- ఎమ్మెల్యే బండారు చొరవతో మోక్షం





**ఆత్రేయపురం, సెప్టెంబర్ 24, మనం ప్రతినిధి :** 100 రోజులు పూర్తి చేసుకున్న తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ఒకపక్క ఇది మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే, అలాగే ఈ వంద రోజుల పాలనలో మరో విజయాన్ని కొత్తపేట నియోజకవర్గం ప్రజలే కాకుండా ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు కూడా చేజిక్కించుకున్నారు.

ఎన్నో ఏళ్లుగా ప్రయాణికులు ఎదురు చూస్తున్న బొబ్బర్లంక బ్రిడ్జిపై మాత్రమే నిలిచిపోయిన రహదారికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చొరవతో మోక్షం కలిగింది. కొత్తపేట ఎమ్మెల్యేగా గెలిచిన వంద రోజుల్లోనే ఏళ్లనాటి నుంచి ఈ వంతెనపై రాకపోకలు సాగిస్తున్న ప్రయాణి కుల ఇక్కట్లు తీర్చేవిధంగా కృషిచేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. అభివృద్ధి అంటే అందరికంటే ఒక అడుగు ముందుండే సత్యానందరావు ఈ రహదారికి రూ.35 లక్షల రూపాయల నిధులు సాధించి ఈరోజు పనులకు శంకుస్థాపన చేశారు. జనసేన ఇంచార్జ్ బం డారు శ్రీనివాస్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సత్యానందరావు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో ఈ రహదారిపై రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారి కష్టాలను తొల గించాలనే లక్ష్యంతో ముందుకు సాగి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషిచేశానని అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎన్నోసార్లు ఈ రోడ్డు నిర్మించాలని నిరసనలు, ఆందోళనలు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని గుర్తుచేశారు.

ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో నియోజకవర్గ అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి జనవరి 6 తారీఖున రోడ్డు నిర్మాణం అంటూ కొబ్బరికాయ కొట్టి, ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేసి ప్రయాణికులను మోసం చేశారని విమర్శించారు. నాపై నమ్మకంతో గెలిపించిన వారికోసం చేసిన కృషి ఫలించిందని ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం వంద రోజుల్లోనే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న ఈ రోడ్డును నిర్మాణం చేపట్టా మని పేర్కొన్నారు. ఇదే కాకుండా నియోజకవర్గంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న రోడ్లన్నీ త్వరలోనే నిర్మించి అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తానని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాలశెట్టి సుబ్బ లక్ష్మి వెంకన్న, జల్లి కామేశ్వరరావు, కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం, జాన వీరాంజనేయులు, జుజవారపు హరిబాబు, సిద్ధంశెట్టి సత్యనారాయణ, వాసంశెట్టి సత్యనారాయణ, చిట్టూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైద్య చికిత్స కోసం సహాయం



**పాలకొల్లు, సెప్టెంబర్ 24, మనం ప్రతినిధి :** హెల్త్ డొనేషన్స్ కార్యక్రమంలో భాగంగా యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో ముచ్చర్ల సంజయ్ హాస్పిటల్ వద్ద వాకాపల్లి సత్యనారాయణ గారికి వైద్య సహాయం నిమిత్తం 10000 ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల సంజయ్, యూ కేఎస్సి అధ్యక్ష,కార్యదర్శులు జక్కంపూడి మదన్, వేరుకొండ దుర్గాప్రసాద్, కటారి నాగు,గాదె ఆంజనేయులు, పస్యావుల రవి, కర్రా నరసింహారావు, కొండ్రెడ్డి సూరిబాబు, గందం ఏసుపాదం, కంచుస్తంభం సుబ్రమణ్యం, గుండుమోగుల వీరాస్వామి, పస్యావుల రవీంద్ర, ఖగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ టౌన్, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మండలంలోని పల్లగిరి గ్రామంలో మంగళవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై వందరోజులు పూర్తి అయిందన్నారు. ఇంత తక్కువ కాలంలోనే సీఎం చంద్రబాబు అనేక పథకాలను అమలు చేశారన్నారు. ముఖ్యంగా పింఛన్లపెంపు, ఉచిత ఇసుక పాలసీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, మెగా డిఎస్సీ విడుదల, అన్న క్యాంటీన్ల ప్రారంభం తదితర వాటిని చేపట్టి ఇది చేతల ప్రభుత్వంగా నిరూపణ చేశారని తెలిపారు. వచ్చే దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా వైఎస్ జగన అపవిత్రం చేశారని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేందుకు గత వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. వంద రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# బూరుగుపూడిలో పొలం పిలుస్తోంది

### కార్యక్రమాన్ని ప్రారంభించినఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** కిర్లంపూడి మండలం, బూరుగుపూడి గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రారంభించి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయం లాభ సాటిగా మార్చేందుకు వ్యవసాయాన్ని విస్తరించడానికి కార్యక్రమాలు చేపట్టామని ప్రతి మంగళ బుధవారాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు నాయకులు పొలంబాట పట్టి పొలం సాగుపై ఆధునిక యంత్రాలపై సూచనలు, సలహాలు అందిస్తారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏపీడి మైక్రింగేషన్, డిడి సర్కులర్ మి, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లు కే సందీప్ కుమార్, వి వెంకటేష్, ఎం మౌనిక, పి శ్యాం కుమార్, పి హరికృష్ణ అధిక సంఖ్యలో రైతులు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# రఘురామ కృష్ణంరాజు అంబేద్కర్ ఫ్లెక్సీలు తొలగించటం నీచమైన, హేయమైన చర్య

### మాల మహానాడు గౌరవ అధ్యక్షులు బుడితి భీమారావు



**పోడూరు, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు, పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం ఏలూరుపాడు గ్రామంలో ఇటీవలే ప్రపంచ మేధావి,భారతరత్న, భారతదేశానికి రాజ్యాంగాన్ని నిర్మించి అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సీ నీ తన స్వహస్తాలతో గుంజి గుంజి మరి తొలగించిన విషయం అందరికీ తెలిసినదే,ఈ విషయంపై స్పందించిన పోడూరు మండల,మాలమహానాడు గౌరవ అధ్యక్షులు బుడితి భీమారావు, రఘురామ కృష్ణంరాజు అంబేద్కర్ ఫ్లెక్సీని తొలగించడం పట్ల తన ఆవేదనను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు అంబేద్కర్, రాజ్యాంగాన్ని రచించి భారతదేశ నిర్మాణానికి పునాదులు వేసిన ప్రపంచ మేధావి అంబేద్కర్, దళితుల ఆరాధ్యదైవం అంబేద్కర్ అలాంటి మహానుభావుడిని ప్రపంచమంతా ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళుతుంటే ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ఏదో గొప్ప ఘనకార్యం చేసినట్లుగా అవహేళనగా నవ్వుతూ అంబేద్కర్క్ ఫ్లెక్సీ ని ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయినటువంటి, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతున్న రఘురామ కృష్ణంరాజు స్వయంగా తన చేతులతో కొంతమంది అల్లరి మూకలతో చేరి అంబేద్కర్ ఫ్లెక్సీని తొలగించటం నీచమైన హేయమైన చర్య అని విమర్శించారు.ఇది కేవలం దళితుల మనోభావాలను దెబ్బతీయడానికే, దళితులను అవమానపరచడానికే వెనక ముందు ఆలోచించకుండా రఘురామ కృష్ణంరాజు ఈ పని చేశారని అన్నారు. అంత మాత్రమే కాకుండా తన ఇష్టానుసారంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల గురించి రఘురామకృష్ణం రాజు మాట్లాడటం కూడా బాధ్యాయుతమైనటువంటి ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతున్న రఘురామకృష్ణం రాజుకు తగదని అన్నారు.కాబట్టి దళితులని అవమానించిన అనుక్షణం దళితుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యానాలు చేస్తున్న రఘురామకృష్ణంరాజు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ రఘురామకృష్ణంరాజు ఫ్లెక్సీ తొలగించడం పట్ల మాజీ ఎంపీ హర్ష కుమార్, మహాసేన రాజేష్ స్పందించడం అభినందించదగ్గ విషయమని అలాగే రఘురామకృష్ణం రాజు పై చట్టాలు ఎటువంటి చర్యలు తీసుకోకపోతే త్వరలోనే నరసాపురం పాలకొల్లు ఆచంట భీమవరం ఉండి నియోజకవర్గాలకు చెందిన దళితులంతా ఏకమై జాతి రక్షణ కోసం విస్తృత స్థాయిలో పోరాటాలు చేయాలని అన్నారు.

# చెయ్యేరు, పెనుమల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**కాట్రేనికోన, సెప్టెంబర్ 24 మనం న్యూస్ :** కాట్రేనికోన మండలం చెయ్యేరు,పెనుమల్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం స్థానిక సర్పంచ్‌లు చెల్లి సురేష్, వంకా ఏడు కొండలు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలం లో వారానికి ప్రతి మంగళ, బుధ వారాలలో వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ తెలిపారు రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే అన్ని శాఖల ఆధ్వర్యంలో పరిష్కారం చూపడం వ్యవసాయన్నీ లాభసాటిగా చేయడం పొలం పిలుస్తుంది యొక్క ముఖ్య ఉదేశ్యం అని అయన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పంట పొలాలను పరిశీలించి వరి పంటలో ఈ సమయములో వచ్చే సుడి దోమ, బాక్టీరియా ఎండుతెగులు గురించి రైతులకు సూచనలు చెయ్యడం జరిగింది. రైతు సేవా కేంద్రం వద్ద మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు సం వర్ధక శాఖ సిబ్బంది మత్య శాఖ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.